క్లుప్తంగా

మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

• ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



మోర్తాడ్: మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ డివైడర్‌పై నాటిన మొక్కలకు నీరు అందక ఎండిపోతున్నాయని వాటిని సంరక్షించాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సూచించారు. శనివారం సుంకెట్‌కు వెళ్తున్న ఆయన మార్గమధ్యలో సెంట్రల్ లైటింగ్, డివైడర్‌పై నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలకు ప్రతి రోజు నీరు అందించాలని మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో తిరుమలను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ తొగటి శ్రీనివాస్, నాయకులు ఏనుగు రాజేశ్వర్, కల్లెడ ఏలియా తదితరులు ఉన్నారు.

పోతంగల్‌లో పీఎస్‌ను ఏర్పాటు చేయాలి



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శనివారం తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు బజరంగ్ హన్మాండ్లు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ స్టేషన్ ఎంతో అవసరమని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పీఎస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కిరణ్, లక్ష్మణ్, విఠల్, శంకర్, తుకారాం పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో ఆహారోత్సవం



మోర్తాడ్: మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలు, పలు రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. రుచికరమైన ఆహార పదార్థాలను తయారు చేసిన విద్యార్థులను హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజ్, అశోక్, రవి, రవీందర్, రాజ్‌కుమార్, మనోజ్, సంధ్యారాణి, శకుంతల, పద్మ, దీపిక, అనిత, సాగర్, నరసింహమూర్తి, రమణాచారి పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన



వేల్పూర్: మండలంలోని కుకునూర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన ఎజిలిటి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొని నృత్య ప్రదర్శన చేశారు. చాలా ఏళ్ల నుంచి ఎజిలిటి సంస్థ కుకునూర్ స్కూళ్లను దత్తత తీసుకొని విద్యార్థులకు, స్కూళ్లకు అవసరమున్న మౌలిక సౌకర్యాలను సమకూరుస్తోంది. ఆ సంస్థ నిర్వహించిన వార్షికోత్సవంలో కుకునూర్ విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం కల్పించారు. దీంతో విద్యార్థులు 'ఊరు పల్లెటూరు' పేరుతో పాటలకు నృత్యం చేసి అలరించారు. నిర్వాహకులు విద్యార్థులను అభినందించి మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం

పోతంగల్: మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతంగల్ పబ్బ శేఖర్ నియామకం అయ్యారు. ఈ మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్రం సంజీవ్ నియామక పత్రాన్ని హైదరాబాద్‌లోని కార్యాలయంలో శేఖర్‌కు అందజేశారు. మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

గేదెను కాపాడిన స్థానికులు

నవీపేట: మండలంలోని భరత్‌తండా సమీపంలోని కాలువలో శనివారం కొట్టుకుపోతున్న గేదెను స్థానికులు కాపాడారు. రబీ సాగుకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అలీసాగర్ ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటిని శనివారం విడుదల చేశారు. కొద్ది దూరంలోని స్టేజ్ వన్ పంపు దగ్గర కాలువలో నీరు చేరగా అందులో ఉన్న గేదె ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. నీటి ప్రవాహానికి కొట్టుకుపోగా అక్కడే ఉన్న స్థానికులు తాడు సాయంతో కాలువ ఒడ్డుకు తీసుకొచ్చి కాపాడారు.

వేల్పూర్ ఎస్సైగా సంజీవ్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న సంజీవ్‌ను వేల్పూర్ ఎస్సైగా నియమిస్తూ(అటాచ్) ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎస్ నుంచి ఏడో బెటాలియన్‌కు వచ్చిన చంద్రమోహన్‌ను సంజీవ్ స్థానంలో ట్రాఫిక్ ఎస్సైగా అటాచ్ చేశారు.

రోడ్డు పక్కనే బావులు..

• ప్రమాదాలకు నిలయాలు
• వెల్కటూర్ శివారులో ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావి
• పట్టించుకోని అధికారులు



వెల్కటూర్ శివారులో ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావి

బాల్కొండ: మెండోరా మండలం వెల్కటూర్ శివారులో వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. ఈ రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఈ వ్యవసాయ బావికి అధికారులు ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా అలానే వదిలేశారు. వెల్కటూర్ శివారులో మూల మలుపున ప్రమాదకరంగా ఉన్న బావిపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆ రోడ్డు గుండా మొదటి తండా సమీపంలో కూడా ఓ వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. ఏవైనా ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినా అధికారుల్లో మార్పు రావడం లేదు.

2018లో మెండోరా మండల శివారులోని ముప్కాల్-మెండోర మండల కేంద్రాల మధ్య రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావిలో ఓ ఆటో పడిన ఘటనలో 11 మంది జల సమాధి అయ్యారు. అప్పుడు కొన్ని రోజులు అధికారులు హడావుడి చేశారు. ఆ తర్వాత పరిస్థితి ఎప్పటిలాగే ఉంది. రోడ్డు పక్కన ఉన్న బావులకు కంచెలు ఏర్పాటు చేయాలని గతంలో ఉన్నతాధికారు లు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆచరణలో మా త్రం అమలు కాలేదు. కనీసం ప్రమాదకర ప్రాంతంలో సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదు.

మెండోరా–బుస్సాపూర్ రోడ్డు గుండా..

మెండోరా మండలం బుస్సాపూర్ జాతీయ రహదారి 44 నుంచి మెండోరా మండల కేంద్రం వరకు ఉన్న రోడ్డు పక్కన అనేక బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నింటికి కంచెలు ఏర్పాటు చేసినా మరికొన్నింటికి ఏర్పాటు చేయలేదు. ప్రమాదకరంగా ఉన్న బావుల పక్కలకు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదకర బావులకు రక్షణ కంచెలు, గోడలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతిపాదనలు పంపించాం

మెండోరా మండలం వెల్కటూర్ శివారులో రోడ్డు పక్కన ఉన్న బావి ప్రమాదకరంగా ఉంది. బావికి రేలింగ్ లేదా గోడ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. రోడ్డు రెన్యువల్ సమయంలో తప్పకుండ నిర్మిస్తాం.

– షరీఫ్, పంచాయతీ రాజ్ ఏఈఈ, బాల్కొండ

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సాయి శివ

రుద్రూర్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని, చట్టాలపై సైతం అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు న్యాయమూర్తులు సాయి శివ, పూజిత అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ చైతన్య అవగాహన సదస్సుకు వారు హాజరై మాట్లాడారు. చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. పేదలకు ఉచితంగా న్యాయం అందుతోందని పేర్కొన్నారు. అన్యాయానికి ఇబ్బందులకు గురైన వారు ఆత్మస్థైర్యంతో ఉండి న్యాయం పొందాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే వారు చదువుకునేందుకు సహకరించి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో బోధన్ సీఐ వెంకటనారాయణ, ఎస్సై సందీప్, ప్రిన్సిపాల్ ఖైసర్ పాష తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



ఆస్పత్రిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

రెంజల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను మండల అధికారులు శనివారం పరిశీలించారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రెంజల్‌లో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించేందుకు ఆదివారం రానున్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి వాజిద్‌హుస్సేన్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆస్పత్రి ఎదుట జీపీ కార్మికులచే చెత్తను ఎత్తివేయించారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీక్ అహ్మద్ ఉన్నారు.

ప్రభుత్వ న్యాయవాదుల నియామకం



మహ్మద్ గౌసొద్దీన్



బొగ్గుల రవీందర్



బోనాల మాధవీలత

బోధన్: బోధన్‌లోని పలు కోర్టులకు ప్రభుత్వ న్యా యవాదులు నియామకం అయ్యారు. బోధన్ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టుకు సీనియర్ న్యాయవాది మహ్మద్ గౌసొద్దీన్ అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సీనియర్ న్యాయవాది బొగ్గుల రవీందర్ సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా, బోధన్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బోనాల మాధవీలత నియామకం అయ్యారు. తెలంగాణ న్యాయ, శాసన వ్యవహారాల కార్యదర్శి ఆర్ తిరుపతి ఈ నెల 18న నియామక ఉత్తర్వులు జారీ చేశారని వారు శనివారం పేర్కొన్నారు. అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన మహ్మద్ గౌసొద్దీన్ మున్సిపల్ మాజీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు నిర్వర్తించారు. తమ నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్



పోతంగల్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న చేస్తున్న నాయకులు



రెంజర్లలో..

ఆర్మూర్/ పోతంగల్: భారత రాజ్యాంగ నిర్మాణ అంబేడ్కర్‌ను పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా అవమానించడం సరైందని కాదని తక్షణమే అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు, సీపీఐ, బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో మాలమహానాడు నాయకులు, సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆర్మూర్‌లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ అమిత్‌షా వ్యాఖ్యలపై స్పందించాలని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణాలు చేసి పార్లమెంట్‌కు వెళ్లిన అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆరెపల్లి సాయిలు, సోమా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్‌లో..

పోతంగల్: అంబేడ్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో మాల మహానాడు నాయకులు ఆందోళన చేశారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, రాములు, సాయినాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

బోధన్: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సింగాడి పొందు, మాలమహానాడు మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సాలూర మండల శివారులో మహారాష్ట్ర వెళ్లే అంతరాష్ట్ర రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు సంజీవ్‌కుమార్, రాహుల్, లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

రెంజర్లలో..

బాల్కొండ: మండలంలోని రెంజర్ల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద స్థానిక అంబేడ్కర్ సంఘం నాయకులు కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయకులు రెంజర్ల రాజేశ్, హేమంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండల కేంద్రంలో మాలసంఘం, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అమిత్‌షా శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. వెంటనే దేశప్రజలకు క్షమాపణ చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్, మైనారిటీ, వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి: మండల కేంద్రంలో మాలమహానాడు నాయకులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రపంచ దేశాల్లో అంబేడ్కర్‌ను దేవుడితో సమానంగా భావిస్తున్నారని, అలాంటిది మన దేశంలో అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో మిర్జాపూర్ చిన్న సాయన్న, పుప్పాల సైదయ్య, బ్యాగరి రాములు, సోన్ కాంబ్లీ సాయిలు, గోపాలకృష్ణ, శివ శంకర్, గంగారాం, సాయిలు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు



సాలూరలో రాసారోకో నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



కొత్తపల్లిలో చెక్కులను అందజేస్తున్న నాయకులు



కల్లెడిలో చెక్కులు అందజేస్తున్న ప్రళయ్‌తేజ్

బాల్కొండ/ మాక్లూర్: ముప్కాల్ మండలం కొత్తపల్లిలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి, జైడి రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ మండల జలాల్‌పూర్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మాక్లూర్ మండలంలోని కల్లెడి గ్రామంలో ఆరుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేవైఎం మండల అధ్యక్షుడు గంగోళ్ల ప్రళయ్‌తేజ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో బి మధు, ఎం అర్జిత్, సిరికొండ సాయికుమార్, ఇసపల్లి భూమయ్య, నగేశ్, వెంకటేశ్, అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

రుద్రూర్‌లో ఉచిత వైద్య శిబిరం

రుద్రూర్: మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంకు ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 9మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం బోధన్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించారు. 25 మంది లారీ డ్రైవర్లు, క్లీనర్లకు ఉచిత బీమా సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పెట్రోల్ బంకు నిర్వాహకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గణిత దినోత్సవం



వేల్పూర్: కుకునూర్ హైస్కూలులో 1729 అక్షరమాల ఆకారంలో విద్యార్థులు



మోతె హైస్కూలులో గణిత అంకెల ఆకారంలో..



రుద్రూర్: పోతంగల్ హైస్కూల్‌లో..



రెంజల్ ఉన్నత పాఠశాలలో..

సాక్షి నెట్‌వర్క్: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సైతం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో గణిత సూత్రాల ప్రదర్శన, గణిత మేళాను చేపట్టారు. గణిత అంకెల ఆకారంలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో..



పెర్కిట్: లిల్లీపుట్‌లో..



మాక్లూర్: బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో..

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మిస్‌యూ (తెలుగు) - 11.00, 7.30 10.20 పని (తెలుగు) -1.50 ఫియర్- 4.55
స్క్రీన్-2 –	పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-4–	పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-1.30,7.00
స్క్రీన్-2	పుష్ప-2-11.00,4.30, 10.00
స్క్రీన్-3	మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.50,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10,9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,520		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

మున్సిపల్ కమిషనర్‌కు ప్రశంసలు

బోధన్‌టౌన్: బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణను కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి ప్రశంసించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన జారీ చేశారు. పట్టణంలోని 38 వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డు, పట్టణ ప్రధాన రోడ్ల పరిశుభ్రతను ప్రతీ రోజు ఉదయం వార్డుల్లో పర్యటించి పర్యవేక్షణ చేస్తున్న నేపథ్యంలో కమిషనర్ ప్రశంసలు అందుకున్నారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ.. ధ్యానం అనేది ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన గొప్ప సాధనం అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజ్‌కుమార్, యదగిరి, రాజన్న, స్వరూపారాణి, సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జానకంపేట్‌లో క్రిస్మస్ వేడుకలు

ఎడపల్లి: మండలంలోని జానకంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జోసఫ్ పేద విద్యార్థులకు బ్లాంకెట్లు, పెన్నులు, నోట్‌బుక్స్ అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

రెంజల్: తెలంగాణ ప్రొగ్రెసివ్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభ పోస్టర్లను శనివారం మండలంలోని సాటాపూర్‌లో శనివారం యూనియన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. మోటా రు రంగాన్ని కాపాడుకునేందుకు కార్మికులు ఐక్యం కావాలని ప్రతినిధులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ప్రతినిధులు ఇర్షాద్, వాసియుద్దీన్ కోరారు. స్వయం ఉపాధితో జీవిస్తున్న కార్మికులను ఆదుకోవాలని కోరారు. ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

రెంజల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ సూచించారు. శనివారం మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. వంటలను పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నాజమ్ ఉన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

మాక్లూర్: మండలంలోని గుత్ప, రాంచంద్రాపల్లి గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీలను పార్టీ మండల అధ్యక్షుడు కొత్తూరు గిరీశ్ శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామకపత్రాలను అందజేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కార్యక్రమంలో తొడు మహేశ్, సూర శ్రీకాంత్, ప్రళయ్‌తేజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.